కథ

# ఓ అమ్మాయి కథ

''శంకరం! వినాయక చవితికి నాతోపాటు నిన్నూ తీసుకరమ్మని రాసింది అమ్మ'' అన్నాను. పాపం! ఓ షాపులో సప్లయి బాయ్‌గా పని చేస్తున్న శంకరానికి రెండు మూడు రోజుల సెలవులంటే జీతం నష్టమేగా అని బాధేస్తుంది. నేనేదైనా సాయం చేస్తానంటే ఒప్పుకోడు. ఆత్మాభిమానం ఎక్కువ.


''నాకూ్కడా మీ అమ్మగారు ఉత్తరం రాసారు సార్! ఏదైనా ముఖ్యమైన విషయం వుంటేగానీ తప్పకుండా వీలు చేసుకుని రమ్మని రాయరు గదండీ! ఎలాగోలా వీలు చేసుకుని మీతోపాటుగా బయల్దేరుతానండీ!'' అన్నాడు శంకరం.

ఆ తరువాత ఏవో సినిమా కబుర్లూ, క్రికెట్ మ్యాచ్‌పై మా స్వంత కామెంటరీలతో సరదాగా ఓ గంట గడిచిపోయింది. శంకరం ప్రొద్దున్నే మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళాడు. ఎంత చెప్పినా యిక్కడ భోంచెయ్యడు. ''మీకిప్పటికే చాలా ఋణపడ్డాం సార్!'' అంటూ అమ్మపట్ల కృతజ్ఞతాభావాన్ని నా ముందు వ్యక్తం చేస్తాడు. అది అతనికి మామూలు విషయం. కానీ నాకు మాత్రం చాలా చిన్న వయసులో ఆ అబ్బాయి అంతగా బాధ్యతాయుతంగా, హద్దులు దాటకుండా స్వాభిమానంతో జీవించడం విచిత్రంగా అనిపిస్తుంది. ఈ స్వాభిమానం తండ్రి వారసత్వమా?

ఆ మర్నాడు నాలుగ్గంటలకే వచ్చి నన్ను నిద్రలేపాడు శంకరం, తొందరగా స్నానం కానిచ్చి నేనూ, శంకరం స్టేషన్ చేరుకున్నాం. రైలు బయల్దేరే ముందు కప్పు కాఫీ తాగి మా సీట్లలో సెటిలైపోయాం. శంకరం కాజీపేట వస్తూండగా టిఫిన్ డబ్బా తీసాడు. నాకో అరడజను పూరీలూ- ఆవకాయా వేసిన ప్లేటు అందించాడు. రాత్రి యింటికి వెళ్ళాక పూరీలు చేసాడట. ''ఎందుకు నీకీ శ్రమ'' అంటున్నా వినకుండా నా ప్లేటు తీసుకుని కడిగి తనూ టిఫిన్ చేసి అన్నీ శుభ్రంగా కడిగి చేతిబుట్టలో సర్దుకున్నాడు. ఆ బుట్టలోనే రోజూ టిఫిన్ పెట్టుకుని షాపుకి వెళతాడు శంకరం.

శంకరానికి పెద్ద చదువులేదు. జీతమూ వెయ్యి రూపాయలే. అయినా పొందిగ్గా రెండొందలు పూరింటి అద్దె కట్టి, హేమ చేతి ఖర్చులకు రెండొందలు పంపి ఉన్నంతలో గుట్టుగా జీవితం లాక్కొస్తున్న శంకరాన్ని చూస్తే నాకూ, అమ్మకూ ఎంతో ముచ్చటగా వుంటుంది. ఈ జీతం సరిపోదు గనుక రోజూ ప్రొద్దున్నే పాలపాకెట్లు, పేపరు వేయడం మొదలు పెట్టాడు. చాలా పొద్దున్నే లేచినట్లున్నాడు. కునికిపాట్లు పడుతూ అలాగే కిటికీకి తలానించి నిద్రపోతున్నాడు.

మళ్ళీ ఓసారి అమ్మ రాసిన ఉత్తరం తీసి చదువుకున్నాను. ఏదో విశేషం లేనిదే అమ్మ శంకరాన్ని తీసుకుని రమ్మని రాయదు. విశేషమంటూ వుంటే హేమ విషయమే- ఏమిటో రాయకుండా అమ్మ సస్పెన్‌లో పెట్టింది- ఇలా అనుకుంటూండగానే హేమ మొహం కళ్ళముందు కదిలింది. లేడి కళ్ళ ముద్దమందారం హేమ.



యద్దనపూడి సావిత్రి

★ ★ ★

నేను బ్యాంక్ ఎంప్లాయిని. ట్రాన్స్‌ఫర్‌రీత్యా తప్పనిసరిగా హైద్రాబాద్ రావల్సివచ్చింది. ప్రకృతి ప్రేమికుడిని కావడం వలన ప్రశాంతంగావున్న కాలనీ కోసం వెదికాను. ఇంకా పూర్తిగా డెవలప్‌కాని కాలనీలో ఆఫీసుకి చాలా దూరమైనా రెండు గదులు అద్దెకు తీసుకున్నాను. మేడపైన నా పోర్షన్ ముందు బాల్కనీలో నుంచుంటే దూరంగా కొండలపై నుంచి తొంగిచూస్తూ పైకి వచ్చే సూరీడు పలికే సుప్రభాతం అద్భుతంగా అనిపించేది. ఓ

ప్రక్క కాలిబాట నుంచి వెళితే మామిడి తోటలు-మరో ప్రక్క అక్కడక్కడా యిళ్ళు- ఓ నాలుగయిదు పూరిళ్ళు. ప్రశాంతంగా సిటీలైఫ్‌లో పరుగులకీ- గొడవలకీ దూరంగా వున్న కాలనీ అది.

రోజూ పొద్దున్నే అయిదింటికి లేచి యోగాసనాలు వేసి ఆ తరువాత ఓ గ్లాసు పాలు తాగి బాల్కనీలో నిలబడే ప్రభాత సూర్యుడినీ పరిసరాల్నీ గమనిస్తోంటాను. అలా నిలబడిన ఓ రోజు... సూరీడు సుప్రభాత రాగాల్ని చూసే వేళ-ఎదురుగా- పూరింటి దొడ్లోంచి బయటికి వచ్చిందొక ముగ్ధ. ముగ్ధ అంటే బావుంటుందో లేదోగాని నా మనసులో ముగ్ధ అన్న భావం స్థిరపడింది. పొడుగాటి వెంట్రుకల ముడిని విడదీస్తూ పెరటి బావి దగ్గర మొహం కడుక్కుని బకెట్‌లో నీళ్ళు తీసుకుని తాటాకులతో మరుగులా కట్టిన బాత్రూంలోకి వెళ్ళిపోయింది. నేను నా గదిలోకి వచ్చేసాను. నేను షేవింగ్ చేసుకుంటూ ఆ నల్లటి పొడుగాటి వెంట్రుకలు ఓ ప్రక్క మొహం కప్పివేస్తుంటే అర్థ చంద్రుడిలా కనిపించిన మొహాన్ని గూర్చి ఆలోచించడం మొదలుపెట్టాను. ఎప్పుడూ ఆమె మొహాన్ని పూర్తిగా చూడలేదు కానీ కనిపించినంత వరకూ రూపురేఖల్ని ఊహిస్తే అందమైనదనే నమ్మకం. క్రమంగా అలా ఆమెని చూడడం దినచర్యగా మారిపోయింది.

ఓ సారి జ్వరంతో నాల్గు రోజులు పడకేసాను. ఆ నాలుగు రోజుల్లో ఓ రోజు శుక్రవారం- ఆలస్యంగా నిద్రలేచిన నేను మొహం కడుక్కుని రూంలోకి వస్తూ ఎదురింటి వైపు చూసాను. ఆ పూరింటి ముందు అయిదారుగురు కొబ్బరికాయలు పట్టుకుని వరుసగా నిలబడివున్నారు. చిత్రంగా అనిపించింది. కానీ అలా బాల్కనీలో నిలబడే ఓపికా, గంటల తరబడి నిలిచి అసలు విషయం తెలుసుకునే శక్తీ లేక లోపలికొచ్చి పడుకున్నాను. కానీ ఏదో ఆసక్తికరమైన విషయమే వుందనిపించింది. తగిన అవకాశంరాక నా ఆసక్తి మనసు మూలల్లోనే పడుంది కొన్ని నెలలు.

★ ★ ★

నా మనసు మూలల్లో పడున్న విషయానికి అవకాశం కల్పిస్తున్నట్లు అమ్మ రాక, అమ్మకి ఒంట్లో బాగాలేదని నాన్నగారు అమ్మని తీసుకుని యిక్కడికి వచ్చారు. అమ్మకి దగ్గూ, ఆయాసం ఎక్కువగా వస్తున్నాయి. దాంతో జ్వరం కూడా, కాస్త ఉన్నవాళ్ళం కనుక హైద్రాబాదులో నేనున్నాను గనుకా ఇక్కడ పెద్ద హాస్పిటల్‌లో చూపించాలని నాన్నగారు అమ్మని తీసుకుని వచ్చారు.

నాలుగు రోజులు నేనూ సెలవు పెట్టి అమ్మానాన్నలతోపాటూ ఓ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చుట్టూ తిరగాను. అన్ని పరీక్షలూ చేసి, ఎక్స్‌రే తీసి ఓ వారం రోజులకి మందులు రాసారు. వారం తరువాత- ఆ మందులు వాడాక ఎలా వుందో మళ్ళీ చెకప్ చేయించుకోవాలి.

## పెళ్లి తర్వాత నటిస్తా!

**తెలుగులో కొన్ని చిత్రాల్లో నాయికగా నటించిన మాళవిక ప్రస్తుతం తమిళంలో బిజీ హీరోయిన్. ఇంత బిజీగా వున్న సమయంలోనే ఆమె పెళ్లి చేసుకోడానికి నిర్ణయం తీసుకుంది. ముంబాయికి చెందిన ఇండస్ట్రియలిస్టు సుదీష్‌తో ఆమె వివాహం జరగబోతోంది. తన పెళ్లి గురించి కన్ఫర్మ్ చేసిన మాళవిక పెళ్లి తర్వాత సినిమాల్లో కంటిన్యూ అవుతానంటోంది. అయితే ముద్దు సీన్లలాంటి రొమాంటిక్ సన్నివేశాల్లో మాత్రం నటించదట. గ్లామర్‌గా వుండి, డీసెంట్‌గా కనిపించే పాత్రలు పోషించడానికి ఓకే అంటోంది. పెళ్లి తర్వాత సినిమాల్లో నటించేందుకు ఆమె భర్త నుంచి ఆమెకెలాంటి అభ్యంతరాలు లేవని చెబుతోంది మాళవిక.**



ఈ వారమూ అమ్మని అటూ యిటూ త్రిప్పడం యిష్టంలేక నాన్నగారు అమ్మని యిక్కడే వుంచి గుంటూరు వెళ్లారు.

★ ★ ★

ఆ రోజు గురువారం.

సాయంత్రం నేను రాగానే అమ్మ ''కృష్ణా! టిఫిన్, కాఫీ తీసుకున్నాక బజారుకి వెళ్ళాలి'' అంది. అలా ఓ చిన్న లిస్ట్ నాకు యిచ్చింది. ఓ కొబ్బరికాయ, ఓ జాకెట్‌బట్టా, కుంకుమ, పసుపు, పూలు, అగరుబత్తుల పాకెట్, కర్పూరం వగైరా.. వగైరా.

''ఏదైన పూజ వుందా అమ్మా! రేపేం రోజు?'' అంటూ అడిగాను.

''ముందు నువ్వు అవి తీసుకురా! తరువాత చెబుతా!''

అమ్మ సాధారణంగా నన్ను బజార్నుంచి ఏమీ తెమ్మని పంపదు. ఇక్కడ అమ్మకి అంతా కొత్త. మరీ తర్కించకుండా అన్నీ తెచ్చి యిచ్చాను. బహుశా తన అనారోగ్యం తగ్గాలని ఏ అమ్మవారికో పూజ చేస్తుందేమో అనుకున్నాను. మళ్ళీ ఈ విషయం రెట్టించలేదు. అమ్మ చెప్పలేదు కూడా.

మర్నాడు యధాప్రకారం నేను యోగాభ్యాసం చేసి పాలు తాగుతూ ఎదురుగా వున్న పూరిగుడిసెవైపు చూస్తూ నిలబడ్డాను. అమ్మ గదిలోంచి వచ్చి నా ప్రక్కన నిలబడింది. నేను కాస్త తడబడ్డాను. అమ్మ ఏమనుకుందో? రోజూ యిలా ఆ అమ్మాయిని చూస్తున్నాని అనుకుంటుందేమోనని సిగ్గుపడి గదిలోకి నడిచాను. కానీ అమ్మ అక్కడే నిలబడి చూస్తోంది. ఓ అరగంట తరువాత లోపలికి వచ్చింది. నేను స్నానం చేసి భోంచేసి ఆఫీసుకు వెళ్లిపోయాను. అమ్మ యిక్కడ వున్నన్నాళ్ళూ అలా నిలబడి ఆ పూరింటి వైపు చూడకూడదని మనసులో నిర్ణయించుకున్నాను.

ఆ సాయంత్రం నేను వచ్చేసరికి టేబుల్ మీద కొబ్బరిచిప్ప, కుంకుమ వున్నాయి. ఆ ప్రక్కన కుర్చీలో గంభీరంగా కూచుని వుంది. ఆమె మొహంలో ఏదో దిగులు కనిపిస్తోంది.

''అమ్మా! ఒంట్లో బాగాలేదా? బాగా ఆయాసంగా వుందా?'' కంగారుగా అడిగాను.

తల అడ్డంగా వూపింది. కానీ కళ్ళల్లో మాత్రం బాధ తొంగి చూస్తోంది.

''ఫ్లాస్కులో కాఫీ వుంది తాగు నాన్నా!'' అంది బరువుగా.

అమ్మకి ఓ కప్పులో కాఫీ అందించి నేనూ కాఫీ

తీసుకున్నాను. అమ్మ అంత గంభీరంగా బాధగా వుండాల్సిన అవసరమేమిటో నాకు అర్థం కాలేదు. అమ్మ యింతే... చాలా సున్నితమనస్కు-రాలు ఏ చిన్న విషయాన్నయినా సీరియస్‌గా తీసుకుని బాధపడుతుంది. అనారోగ్యం అమ్మని అంతగా బాధపెడుతోందా?

''అమ్మా! కాస్త దగ్గూ, ఆయాసం వున్నంత మాత్రాన పూర్తిగా తగ్గదన్న భయం దేనికి? డాక్టరు గారు మరీ సీరియస్‌గా తీసుకోవాల్సినంతగా ఏమీ లేదన్నారు. ఏదో కొంచెం లంగ్స్‌లో ఇన్‌ఫెక్షన్ ..అంతే..'' అంటూ ఏదో చెప్పబోయాను. అమ్మ చెయ్యెత్తి వారించింది. అయితే విషయం అది కాదన్నమాట.

ఇక లాభంలేదు. అమ్మ మనసు తేలిక కావాలంటే అలా తిప్పుకు రావాలి. అందుకే బలవంతంగా బిర్లా మందిర్‌కి తీసుకువెళ్లాను. అక్కడ్నుంచి హుసేన్‌సాగర్‌లో బుద్ధుడు-లైట్ల వెలుగులో అందంగా కనిపిస్తున్న నగరం -మధ్యలో నా ఆఫీసు కబుర్లూ-స్నేహితుల కబుర్లూ, అమ్మ మూడ్ మారింది- తేలిక పడ్డ మనసులతో యిల్లు చేరాము.

★ ★ ★

ఆ తరువాత రెండు మూడు రోజులు నేను వచ్చేసరికి ఆ ఎదురుగా వున్న పూరింటి ముందు కనిపించే అబ్బాయి అమ్మతో మాట్లాడుతూ కనిపించాడు. నన్ను చూడగానే అమ్మ ''ఆ తరువాత తీరిగ్గా మాట్లాడుకుందాం నాయనా!'' అంటూ పంపించేది. అమ్మ చాలా తక్కువగా మాట్లాడుతుంది. కొత్తవారితో మరీ తక్కువగా మాట్లాడుతుంది. అలాటిది ఆ కొత్త అబ్బాయితో అలా ఆప్యాయంగా మాట్లాడడం నాకు ఆశ్చర్యం కలిగించింది. అమ్మ ఏం చేసినా నేను కాదనను. కానీ అలా అర్ధాంతరంగా మాటలు ముగించి పంపించింది దేనికి? బహుశా నేను అలసిపోయి వస్తాను గనుక నాకు యిబ్బందిగా వుంటుందని అనుకుందేమో! అలా సాగేవి నా ఆలోచనలు.

నాలుగో రోజు నేను వచ్చేసరికి ఆ అబ్బాయీ, అమ్మ బాల్కనీలో కుర్చీలు వేసుకుని కూచుని వున్నారు. ఆ అబ్బాయి ఏదో బాధని వ్యక్తం చేస్తూ చెబుతున్నాడు. అమ్మ సానుభూతిగా వింటోంది. పక్కనే వున్న టిఫిన్ ప్లేటూ, ఖాళీ కాఫీ కప్పూ ఆ అబ్బాయి చాలాసేపటి నుంచే అక్కడ వున్నాడని చెబుతున్నాయి. బహుశా రెండు మూడ్రోజుల్నుంచీ నన్ను చూస్తూండడం వలన కాబోలు ఆ అబ్బాయి ఓ నవ్వు మొహానికి పులుముకున్నాడు. నేను మొహం, కాళ్ళూ కడుక్కుని వచ్చేసరికి ఆ అబ్బాయి వెళ్ళిపోయాడు. ''ఏంటమ్మా విశేషం? ఈ అబ్బాయి మనకు తెలిసినవాడా ఏమిటి? అంతగా కబుర్లు చెబుతున్నాడు?'' అన్నాను. అమ్మ బరువుగా నిట్టూర్చింది ''ఇప్పుడే వచ్చావు. ఈ గొడవ దేనికి? ఆదివారం తీరిగ్గా వుంటావుగా అప్పుడు చెబుతాన్లే ఈ విషయాలన్నీ'' అంది.

నేనింక రెట్టించలేదు-రెండ్రోజులు ఆగితే ఆదివారమేగా.

★ ★ ★

గుంటూరు నుంచి శనివారం ప్రొద్దున్నే నాన్నగారు వచ్చేసారు. అమ్మని మళ్ళీ చెకప్‌కి తీసుకువెళ్ళారు. డాక్టరుగారు లంగ్స్‌లో ఇన్‌ఫెక్షన్ తగ్గుతోందని చెబుతూ మరో నెల రోజులకి మందులు రాసారు. అవి వాడితే ఇన్‌ఫెక్షనూ, ఆయాసమూ పూర్తిగా తగ్గుతాయని చెప్పారు.

ఆదివారం నేను యింట్లో వుంటాను గనుక ఆ రోజు నాతో తీరిగ్గా గడిపి సోమవారం ప్రొద్దున్నే వెళ్ళాలని నిర్ణయించుకున్నారు అమ్మా-నాన్నా.

ఆదివారం...

ప్రొద్దున తొమ్మిది గంటలకల్లా టిఫిన్ చేసి కబుర్లు చెప్పుకుంటున్నాం. పోయిన సంవత్సరం మా యింటి ప్రక్కన ఓ పెంకుటిల్లు-ఖాళీ స్థలం కొన్నారు నాన్నగారు. ఆ పెంకుటిల్లు పడగొట్టి షాపింగ్ కాంప్లెక్సులు కట్టాలా? రెసిడెన్షియల్ ఫ్లాట్స్ కట్టాలా అని చర్చించుకుంటున్నాం. ఈలోగా నిన్న అమ్మతో కబుర్లు చెప్పిన ఎదురింటి అబ్బాయి పరుగెత్తుకొచ్చాడు.

''ఏమిటి శంకరం! ఏమిటా కంగారూ?'' అంటూ అమ్మ బయటకెళ్ళి ఆ అబ్బాయితో మాట్లాడి వచ్చింది.

''నేను ఓ అరగంటలో వస్తానండీ!'' అంటూ నాన్నగారికి చెప్పి, సమాధానం కోసం ఎదురుచూడకుండా ఆ అబ్బాయితో పాటు వెళ్లింది. నాన్నా నేనూ మొహామొహాలు చూసుకున్నాం. ''ఎవర్రా ఆ అబ్బాయి?'' అంటూ నాన్న వేసిన ప్రశ్నకి తెల్లబోయిన నా మొహమే సమాధానం చెప్పింది.

అన్నట్టుగానే అరగంటకి అమ్మ వచ్చింది. గంభీరంగా కళ్ళల్లో బాధని నింపుకుని నాన్నగారూ - నేను విషయమేమిటని తెల్సుకోవాలని చూపులతోనే నిర్ణయించుకున్నాం.

''ఏమిటిది భ్రమరా! నాతో కూడా చెప్పకూడని విషయమా అది? ఆ అబ్బాయి నిన్నెందుకు హడావుడిగా తీసుకెళ్లాడు?'' అంటున్న నాన్నకు మౌనమే సమాధానంగా మంచంమీద కూలబడుతూ ''కాస్త మంచినీళ్ళియ్యి కృష్ణా!'' అంది

## వార్తల్లో నయనతార

**ఇటీవల కాలంలో ఏ తారకీ లేనంత పబ్లిసిటీ నయనతారకి వస్తోందని చెప్పవచ్చు. ఏదో విధంగా వార్తల్లో వుంటూనే వుంది. శింబుతో ప్రేమాయణం, ఆ తర్వాత అతనితో బెడిసికొట్టిన సందర్భంగానూ, శింబుతో ముద్దు సీన్ల ఫోజులతోనూ.. ఇలా రకరకాల సంగతులతో 'వార్తల్లో తార' అయింది. తాజాగా ఆమె సూయిసైడ్ ప్రయత్నం చేసిందీ అనే వార్త గుప్పుమంది. కానీ అందులో ఏమాత్రం నిజం లేదని తేలింది ఆ తర్వాత. వర్క్ స్ట్రెయిన్ వల్ల కాస్త స్పృహ తప్పితే ఆస్పత్రిలో చేర్చడం వల్ల ఆమె ఆత్మహత్య ప్రయత్నం చేసిందని వార్తలు గుప్పుమన్నాయి. మొత్తానికి సంచలన తారే అవుతోంది నయనతార.**



అమ్మ.

నేనందించిన మంచినీళ్ళు తాగి, బాధని దిగమింగుతున్నట్టు పది నిమిషాలు అలా వుండిపోయింది. తరువాత బలంగా తల విదిలించి కళ్ళు తెరిచింది. నేనిక ఊర్కోలేకపోయాను.

''వాళ్ళెవరమ్మా! ఎందుకంతలా నీవు వాళ్ళ కోసం హైరానా పడుతున్నావు''

''ఏవండీ! మన అగ్రహారంలో సాంబన్నవాళ్ళు వుండేవారు. గుర్తుందా?'' నాన్నగారి వైపు చూస్తూ అడిగింది. తలూపారు నాన్నగారు. ''వ్యాపారంలో నష్టపోయి, పంటలు దెబ్బతిని మొదలుకొట్టేసిన చెట్టులా కూలిపోయాడు. అర్ధరాత్రి రైలు పట్టాలక్రింద తలపెట్టాడు. ఏనాటి మాట. ఆరేడు సంవత్సరాలయిందేమో! ఇద్దరమ్మాయిలూ, ఓ అబ్బాయీ కదూ!'' అన్నారు నాన్నగారు. ఔనన్నట్లు అమ్మ తలాడించింది.

నాకూ కళ్ళముందు లీలగా మా వీధి మూల ఓ మాదిరి బంగళా, కుంటుతూ నడిచే ఓ అమ్మాయీ, ఆ వెనకే రెండు జడలతో పరుగులు పెట్టే అమ్మాయీ- లీలగా కదిలారు. నేనా సంవత్సరమే డిగ్రీలో చేరాను. ఓ సాయంత్రం కాలేజీ నుంచి వస్తూండగా ఆ బంగళా ముందు జనం, రైలుకింద తలబెట్టి ఆత్మహత్య చేసుకున్నాడంటూ- ఆ తరువాత వారం రోజులు ఆ పిల్లలు కనిపించారు. ఆ తరువాత వాళ్లనెవరో దూరపు బంధువులు తీసుకెళ్లారని అనుకున్నారు.

''భార్యపోయినా చక్కగా ఎంతో శ్రద్ధతో పిల్లల్ని పెంచుతున్నాడని అనుకునేవాళ్ళం అతనూ అలా పోయాడు. ఆ పిల్లల్ని దూరపు బంధువులెవరో తీసుకెళ్లారని విన్నాం'' అన్నారు నాన్నగారు.

''ఔను. తీసుకెళ్ళారు. అలా వెళ్లక అక్కడే వున్నా యిరుగూ పొరుగూ అంతా కలిసి వాళ్ళని ఆదుకునేవాళ్లమేమో!'' అమ్మ కన్నీరు చీరచెంగుతో తుడుచుకుంది. ''ఆ పెద్దమ్మాయి బాల- కుంటిది కదూ! అప్పటికే దానికి పదహారేళ్ళున్నాయి. అలా తీసుకెళ్ళిన రెండునెల్లకి ఓ రోజు దాన్ని గుడికి తీసుకెళ్ళారట. తిరిగి వస్తుంటే పెద్ద వెహికిల్ ఏదో కొట్టిందట. వారం రోజులు మృత్యువుతో పోరాడి పోయిందట. ఆ తీసుకెళ్ళిన బంధువులాయన మంచివాడు కాదట. ఈ రెండోది హేమ మహా అందగత్తెగా! అక్కకంటే ఓ ఏడాదే చిన్నది. దీంతో వెధవ్వేషాలు వెయ్యడం మొదలెట్టాడట. దాంతో భయపడి అక్కా- తమ్ముళ్ళిద్దరూ పారిపోయి సికింద్రాబాదు వచ్చారు. ఇక్కడ వాళ్ళ పిన్ని దగ్గరకి వెళ్తే ఆవిడ పిల్లాడ్ని ఓ షాపులో పనికి కుదిర్చింది. వీళ్ళిద్దర్నీ వాళ్ళతోపాటు వుంచుకునేందుకు ఆమె భర్త ఒప్పుకోలేదట.''

అమ్మ చెప్పింది వింటున్న నాన్నగారు ''అయిన వాళ్ళే యిలా అయితే ఎలా? మరీ స్వార్థం పెరిగిపోతోంది మనుషుల్లో'' అన్నారు.

''వీళ్ళిద్దరూ యిలా ఓ గుడిసె అద్దెకు తీసుకుని వుంటున్నారు. వాడికొచ్చే డబ్బుల్తో ఏదో నెట్టుకొస్తున్నారు. హేమ చిన్నప్పట్నుంచీ అందగత్తె కదా! అదో తంటా! ఎక్కడ అద్దెకున్నా ప్రక్కన వెధవలు పిచ్చి వేషాలు- ఓసారి యిది బస్టాండ్‌లో ఓ అమ్మాయిని చూసిందిట! ఆ పిల్ల అమ్మవారి పటం పట్టుకుని అడుక్కుంటోందట. మన అగ్రహారంలో చిన్నయ్య పెళ్ళాం అమ్మవారు ఆవహించిందని ఊగటం గుర్తుందా? అది గుర్తొచ్చిందిట. అంతే. ఆ ఉపాయం తమ్ముడికి చెప్పిందిట. శుక్రవారం పసుపుముద్దలా తయారై అమ్మవారి పటం ముందు కూచుంటుంది. అమ్మవారు ఆవహించే అమ్మాయి గనుక ఎవరూ దీని జోలికి రావడం లేదట్ట. ఏదో గౌరవంగా బ్రతుకుతున్నారు'' అంది అమ్మ.

సానుభూతీ, బాధా కలగలిసి నాన్నా, నేనూ మౌనంగా వుండిపోయాం. ''మరి యిందాక ఆ అబ్బాయి అలా కంగారు పడుతూ పిలిచాడెందుకు?''

''అదేనండీ అర్థం కావడంలేదు. ఒక్కోసారి అలా కాళ్ళూ, చేతులూ వణుకుతూ పడిపోతుందట, పోనీ శుక్రవారం అయితే నిజంగా అమ్మవారు ఆవహించిందేమో అనుకోగలరేమో గానీ ఈ మధ్య తరచూ యిలా అవుతోందట'' అంది అమ్మ బాధగా.

నేను భారంగా నిట్టూర్చి బాల్కనీలోకి వచ్చి నిలబడ్డాను. ఆ పూరింటి వెనక దొడ్లో నూతి పళ్ళెం దగ్గర కూచుని ఏదో ఆలోచిస్తోంది- ఆ ముగ్ధ- హేమ:

లోపల్నుంచి ''భ్రమరా! మనం నాల్గురోజులు యిక్కడేవుండి ఈ విషయం కాస్త ఆలోచిద్దాం. డబుల్ స్ట్రాంగ్ కాఫీ పెడుదూ! ఈ భారం కాస్త దించుకుందాం'' అంటున్నారు నాన్నగారు.

★ ★ ★

మర్నాడు సాయంత్రం నేను ఆఫీసు నుంచి యింటికొచ్చేసరికి మా యింట్లోంచి బయటకు వెళుతూ కనిపించారు ఆ అక్కాత



## హిట్ పాటల మమత

కేరళ పిల్ల మమతా మోహన్‌దాస్ తెరపై తారగానే కాకుండా గాయనిగా తనదైన స్టయిల్‌ని సొంతం చేసుకుంటోంది. 'రాఖీ'లో టైటిల్ సాంగ్ పాడిన మమతా మోహన్‌దాస్ ఆ పాట హిట్ కావడంతో అందరి దృష్టిలోకీ వచ్చింది. మరో వైపు హీరోయిన్‌గా నాగార్జున లాంటి టాప్ స్టార్స్ సరసన చాన్స్‌లు కొట్టేస్తున్న మమతా తాజా పాట 'ముప్పియ్యారు.. ఇరవైనాలుగు.. ముప్పియ్యారు' కూడా బంపర్ హిట్ అయింది. 'జగడం' సినిమాలోని ఈ పాట పాడిన మమతతో మరిన్ని పాటలు పాడించాలని అనేక మంది సంగీత దర్శకులు ట్రై చేస్తున్నారట.

మ్మకోళ్ళు, అంటే నాన్నా-అమ్మా వీళ్ళ విషయంలో ఏదో సాయం చెయ్యబోతున్నారన్నమాట- అనుకుంటూ మెల్లెక్కాను.

ఆ రాత్రి భోజనాలయాక నేను టీవీ చూస్తూ కూచున్నాను. అమ్మా నాన్నా బయట బాల్కనీలో కుర్చీలు వేసుకుని కూచున్నారు. మాటల మధ్య హేమ విషయంలో ఏదో తీవ్రంగా చర్చిస్తున్నారు. సహజంగానే నాలో ఆసక్తి పెరిగి టీవీ సౌండ్ తగ్గించాను.

''ఆ అమ్మాయికేదైనా సంబంధం చూసి పెళ్ళి చేస్తే బావుంటుందని అన్నాను ఆ అబ్బాయితో, పాపం ఆ అబ్బాయి చిన్నవాడేగా! అదీగాక అమ్మవారు ఆవహిస్తున్న అమ్మాయిని ఎవరు పెళ్ళి చేసుకుంటారు?'' అమ్మ గొంతు.

''అమ్మాయిని ఆడదానిగా అనుభవించాలని అనుకుంటాడు మగాడు. అదే గుళ్ళో స్త్రీమూర్తి-అమ్మవారికి నమస్కరిస్తాడు. పాపపు ఆలోచనలేవీ ఆలయ ప్రాంగణంలో మనసులోకి రాకూడదని జాగ్రత్త పడతాడు. ఇక అమ్మవారు ఆవహించే అమ్మాయిని పెళ్ళి చేసుకునే ధైర్యం ఎవరికి వుంటుంది?'' నాన్నగారి గొంతు ఓ క్షణం ఆగింది.

''ఆ అమ్మాయి ప్రపంచాన్ని ఎదుర్కోలేక అమ్మవారి అవతారాన్ని అరువు తెచ్చుకుంది. ఏ మగాడి దగాలోనూ పడకుండా పవిత్రంగా బ్రతకాలని మనసులో ఘర్షణ పడుతోంది. శరీరం మాత్రం మనసుపై తిరుగుబాటు చేస్తోంది... మరి శరీరాన్ని యవ్వనం అజమాయిషీ చేస్తోంది కదా! అందుకే అలా ఫిట్స్ వచ్చి పడిపోతోంది. అలా అరువు తెచ్చుకున్న అమ్మవారి అవతారం పెళ్లికి అడ్డుపడుతోంది'' నాన్నగారి విశ్లేషణ. ఎంత నిజం-హిస్టీరియా- అంత అందమైన అమ్మాయికి యిదేం శాపం?

''మనం ఆ అమ్మాయిని మనతోపాటు గుంటూరు తీసుకెళదాం. అలా అరువు తెచ్చుకున్న అమ్మవారి అవతారం పరిసమాప్తి అవుతుంది'' అమ్మ.

''ఏమిటి చేద్దామని?'' కంగారుగా అడిగారు నాన్నగారు. నేనూ చెవులు రిక్కించుకున్నాను అమ్మ సమాధానం కోసం.

''కొన్నాళ్ళు సరదాగా తన చిన్ననాటి స్నేహితులతో సినిమాలకీ షికార్లకీ తిరుగుతుంది. కాస్త మామూలు అమ్మాయిలా మారుతుంది. ఆర్నెల్ల తరువాత మెల్లిగా ఓ సంబంధం చూసి ముడిపెడదాం. ఓ మనిషికి ఆర్నెల్లు అన్నం పెట్టలేమా?'' అంది అమ్మ.

''ఆర్నెల్ల తరువాత కూడా ఆ అమ్మాయి ఆరోగ్యం కుదుటపడక పోతే ...'' మళ్లీ అమ్మకే సందేహం.

''ఔను. వీలైతే సైకియాట్రిస్టుకి చూపిద్దాం. బహుశా తగ్గుతుందేమో! ఆ మాత్రం మానవత్వంతో సాయం చెయ్యగల స్థితిలోనే వున్నాం కదా!'' నాన్నగారు మరో సలహా కూడా యిచ్చారు.

మరింత చర్చించాక ''అవసరం రాదేమో! కాస్సేపయ్యాక శంకరాన్ని రమ్మన్నాను. హేమని ఒప్పించే పూచీ వాడిదే'' అంది అమ్మ.

కష్టమైనా ఎలాగో హేమని ఒప్పించి తమతో తీసుకెళ్ళారు అమ్మానాన్నా. హేమని తీసుకెళ్లి ఆర్నెల్లయింది-ఈ ఆర్నెల్లలో నేను రెండుసార్లు గుంటూరు వెళ్ళాను. మొదటిసారి వెళ్ళినప్పుడు హేమ నన్ను తప్పించుకుని తిరిగింది. రెండోసారి మాత్రం ఆ ప్రయత్నం చెయ్యకుండా డైనింగ్ హాల్లో మాతోపాటు కూచుని భోంచేసేది.

★ ★ ★

నాతోపాటు శంకరాన్నీ చూసి అమ్మానాన్నలతోపాటు హేమా ఆనందపడిందని ఆమె మొహంలో చిరునవ్వు చెప్పింది. ఆప్యాయంగా నాన్నగారు శంకరాన్ని దగ్గరకు తీసుకున్నారు.

''పిచ్చి సన్యాసి! వద్దన్నా అక్కకి చేతి ఖర్చు అంటూ డబ్బు పంపుతున్నావు. ఆ మాత్రం మేం చూసుకోమూ!'' అంటూ ప్రేమగా మందలించారు.

''మీరింతలా అక్కని చూస్తూంటే...'' కృతజ్ఞతతో మాటలు రాక నమస్కారం చేసాడు శంకరం.

అమ్మ తనకీ హేమకీ అంతకు ముందే చీరలు కొన్నానని చెప్పింది. నాన్నగారు నన్నూ, శంకరాన్ని తీసుకుని బజారుకెళ్ళి రెడీమేడ్ దుస్తులు కొన్నారు. ఇంట్లో ఏదో పండగ వాతావరణం ముందుగానే అలుముకుంది. ఆ రోజంతా అందరం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ గడిపాం.

మర్నాడు పండగ...

అమ్మా, హేమా వంటింట్లో పిండి వంటలు చేస్తున్నారు. ''శంకరం! మీ అక్క త్వరలో పెళ్ళి కూతురవుతుందోయ్, ఇప్పుడు ఏ ఫిట్సూ లేవు'' శంకరానికి నాన్నగారు చెబుతున్నారు.

నా తల్లిదండ్రుల సంస్కారానికి కించిత్ గర్వం కల్గింది నాకు. శంకరం చూపుల్లోనే గౌరవం, ఆనందం వ్యక్తం చేసాడు. హేమని పొందే అదృష్టవంతుడు ఎవరో... ఆనాడు పూరి గుడిసెలో పొడుగాటి జుట్టుతో అర్ధ చంద్రుడిలా కనిపించిన ఆ ముగ్ధ... యిప్పుడు విరబూసిన ముద్దబంతిలా వుంది... నా ఆలోచనలు యింకా రూపం సంతరించుకోవడానికి తాపత్రయపడుతున్నాయి.

★ ★ ★

మధ్యాహ్నం బస్సులో వెళదామని నిర్ణయించుకున్నాం నేనూ, శంకరమూ. భోజనాలయ్యాక మంచంపై వాలి ఏదో పుస్తకం చూస్తున్నట్లు నటిస్తున్నాను. అర్ధంకాని నా ఆలోచనలకి అవాంతరం కల్గిస్తూ గది కిటికీ దగ్గర హేమ మొహం ఓ క్షణం కనిపించింది. ఆ వెంటనే అమ్మ గదిలోకి వచ్చింది.

''కృష్ణా! శూన్యమాసం తరువాత హేమకి పెళ్ళి చేస్తే బావుంటుందని అనుకుంటున్నాం. హేమని అమ్మవారిలా కాక ఆడదానిగా నీవు గుర్తించి ఆదరించగలవని నా నమ్మకం'' అంది నా కళ్ళల్లోకి చూస్తూ. నా అభ్యంతరమేదైనా వుంటుందా అన్న ప్రశ్న కూడా అందులో ధ్వనించింది. నా కళ్ళల్లో అమ్మ వైద్యం కోసం హైద్రాబాదు రావడం, తెల్లవారుఝామున నేను బాల్కనీలో నిలబడి పూరింటి వైపు చూడడం, ఈ లోగా అమ్మ రావడం అన్నీ రీలులా తిరిగాయి.

''ఇందులో నా స్వార్థం కూడా వుంది. ఆధునికి నాగరికత పేరుతో విపరీతమైన పోకడలు పోవడం, క్లబ్బులూ, పబ్బులూ అంటూ తిరక్కుండా పెరట్లో పూసిన ముద్దబంతిలాటి అమ్మాయైతే నా కొడుకు సుఖపడతాడని నా ఆశ''

ఎదురుగా కిటికీ దగ్గర హేమ మరోసారి మెరిసి మాయమైంది. వెనక్కి తిరిగితే నాన్నగారు నా భుజం తడుతూ- నన్ను కన్నవాళ్లకి నా మనసు తెలీదూ!

శంకరానికి ఆనందంతో కన్నీళ్ళు వర్షిస్తున్నాయి. మౌనంగానే అమ్మకూ నాన్నకూ నమస్కరిస్తున్నాడు. మరి ఆ పసి మనసు బాధ్యతని పంచుకుని ఆనందం పంచుతున్నారు కదా!

నా చిరునవ్వు సమాధానమై అమ్మ పెదవులపైనా నాన్న కళ్ళల్లో ప్రతిఫలించింది. తిరుగు ప్రయాణంలో... రాబోయే కాలంలో అలిగి అమ్మవారి అవతారం అరువు తెచ్చుకుని యింటికి ఆలస్యంగా వస్తే హేమ నన్నెలా ఆడిస్తుందో-నవ్వుకున్నాను.

☆

